శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి

- ప్రజాసంఘాలు బైక్ ర్యాలీ.. కలెక్టరేట్ వద్ద నిరసన

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని జిల్లా కోర్టు నుంచి కలెక్టరేట్ వరకు శుక్రవారం ప్రజాసంఘాల నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఐలు రాష్ట్ర అధ్యక్షులు కె కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకట్ స్వామి, కర్నూలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రుడు, ప్రధాన కార్యదర్శి మహేశ్వర రెడ్డి, సీనియర్ న్యాయవాదులు నాగలక్ష్మి దేవి, వై జయరాజు, మురళీ మోహన్, ప్రకాష్ రెడ్డి ధర్నానుద్దేశించి మాట్లాడారు. శాశ్వత హైకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేయాలని జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 19వ రోజుకు చేరుకున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటు కేవలం న్యాయవాదులకే కాక, ఈ ప్రాంత సామాన్య ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుస్తుందని వివరించారు. కర్నూలులో 90 రోజుల్లో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఇప్పటికే 41 రోజులు పూర్తయినా పనుల్లో పురోగతిలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హామీకి కట్టుబడి పనులను వెంటనే మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు. శాశ్వత బెంచ్ సాధించే వరకు తమ పోరాటం ఆగదని, ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాయలసీమకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ పరిపాలనాధికారికి వినతిపత్రం సమర్పించారు. ఐలు, పట్టణ పౌర సంక్షేమ సంఘం, జిల్లా మేధావుల ఫోరం, రాయలసీమ విద్యావంతుల వేదిక, రైతు కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

కర్నూలు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న న్యాయవాదులు

కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణపై మీనమేషాలు

- వివిధ శాఖల్లో కదలిక శూన్యం
- మూడేళ్లుగా అధ్యాపకులకు తప్పని నిరీక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. యాక్ట్ 30 అమలులోకి వచ్చి మూడేళ్లు అవుతున్నా క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి కాలేదు. ముఖ్యంగా ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్న వేలాది మంది అధ్యాపకులలో ఒక్కర్ని కూడా ఇంత వరకూ రెగ్యులర్ చేయలేదు. గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నిలిచిపోయిన ప్రక్రియను ప్రభుత్వం ఇటీవల పునః ప్రారంభిస్తున్నట్లు ప్రకటించి, సర్క్యులర్ జారీ చేసింది. నిధి పోర్టల్ తిరిగి ఓపెన్ చేసి, ఉద్యోగుల వివరాలు సమోదు చేయాలని అధికారులను ఆదేశించింది. కానీ అందుకు అనుగుణంగా ఆయా శాఖల్లో ఫైళ్లు ముందుకు కదలడం లేదు.

కమిషనరేట్, ప్రిన్సిపల్ సెక్రటరీ, ట్రెజరీ, ఫైనాన్స్ ఇలా ఉద్యోగుల వివరాలు నాలుగు దశలు దాటాల్సి ఉంటుంది. కానీ ఒక్కో శాఖలో నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. కొన్ని శాఖల్లో ప్రక్రియ ప్రారంభమే కాలేదు. ముఖ్యంగా ప్రభుత్వ కాలేజీలకు సంబంధించిన అధ్యాపకుల క్రమబద్ధీకరణ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది. ప్రభుత్వం విధించిన గడువు సెప్టెంబర్‌తో ముగుస్తుండడం, స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ వస్తుండడంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ యాక్ట్ 30ను 2023 అక్టోబర్‌లో ప్రభుత్వం తీసుకొచ్చి, 170 శాఖల్లో పనిచేస్తున్న 10,117 మందిని రెగ్యులర్ చేయాలని నిర్ణయించింది. అయితే 2024లో ఎన్నికల కోడ్ వచ్చే నాటికి వైద్య ఆరోగ్యశాఖ, ట్రైబల్ వెల్ఫేర్, అటవీ శాఖ, సాంకేతిక విద్య ఇతర కొన్ని శాఖల్లో సుమారు 3350 మందిని మాత్రమే రెగ్యులర్ చేయగా, వారిలో సుమారు 2800 మంది వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు ఉన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులకు న్యాయం చేస్తామని ఎన్నికల పూర్వయ్యాక నూతన ప్రభుత్వం హామీ ఇచ్చింది. దాదాపు రెండేళ్ల పాలన తర్వాత ఇటీవల జూన్‌లో క్రమబద్ధీకరణ ప్రక్రియ పునఃప్రారంభించి, జులై నెలాఖరులోగా పూర్తి చేయాలని మొదట సర్క్యులర్ జారీ చేసింది. ఆ తేదీకి పూర్తి కాకపోవడంతో మరోసారి గడువు పెంచి సెప్టెంబర్ ఆఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించింది. ఇప్పుడు కూడా ఆయా శాఖల అధికారులు పట్టించుకోవట్లేదు. ముఖ్యంగా ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీల్లో పనిచేస్తున్న సుమారు ఐదు వేల మంది కాంట్రాక్టు అధ్యాపకులలో మూడేళ్లలో ఒక్కర్ని కూడా రెగ్యులర్ చేయలేదు. మొత్తం ప్రభుత్వం గుర్తించిన సంఖ్యలో దాదాపు సగం మంది ఉన్న అధ్యాపకులను పట్టించుకోకపోవడం శోచనీయం. ఇటీవల నిధి పోర్టల్ తిరిగి ఓపెన్ చేయడంతో తమకు న్యాయం జరుగుతుందని అధ్యాపకులు అంతా భావించారు. కానీ క్షేత్ర స్థాయిలో అందుకు భిన్నంగా అధికారుల తీరు ఉంది. ఈ నెల ఐదున ఉద్యోగ సంఘాలతో ముఖ్యమంత్రి చర్చల సందర్భంగా కాంట్రాక్టు ఉద్యోగులు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల గురించి కనీస ప్రస్తావన లేకపోవడం గర్హనీయం. దీంతో కొందరు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాలతో వైద్య ఆరోగ్యశాఖల్లో కొంతమందికి రెగ్యులర్ ఉత్తర్వులు దక్కాయి. దీంతో మిగిలిన వారు కూడా కోర్టును ఆశ్రయించాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తుంది. ఇటీవల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా యాక్టు 30ని సవరించి, వైద్య విధాన పరిషత్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం.. మొదటి నుండి యాక్టు పరిధిలో ఉన్న వేలాది మంది అధ్యాపకులను పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. అన్ని శాఖల్లోనూ తక్షణమే రెగ్యులరైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

బలపడనున్న అల్పపీడనం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వాయువ్య-పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతాలపై అల్పపీడనం కొనసాగుతుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఇది పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ బలపడే అవకాశం ఉందని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టరు ప్రఖర్ జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీని ప్రభావంతో శనివారం ఉత్తరాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు, దక్షిణ కోస్తాలో తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. ఉత్తరాంధ్ర తీరంలో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్లు, దక్షిణ కోస్తా తీరం వెంబడి 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. శనివారం నాడు శ్రీకాకుళం జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించారు.

పులి దాడిలో ఆవు మృతి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు (కాకినాడ జిల్లా)

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు, శంఖవరం మండలాల సరిహద్దు అటవీ ప్రాంతాల్లో పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. కొద్దిరోజులుగా ప్రత్తిపాడు మండలంలోని ఒమ్మంగి, దారపల్లి, కె.మిర్తివాడ అటవీ ప్రాంతాల్లో తిరిగిన పెద్దపులి, శుక్రవారం ఉదయానికి పొరుగునే ఉన్న పోలవరం జిల్లా రాజవొమ్మంగి మండలం వాతంగి అటవీ ప్రాంతంలోకి ప్రవేశించినట్లు అటవీ శాఖ అధికారులు ధ్రువీకరించారు. శుక్రవారం సాయంత్రం శంఖవరం మండలం అవెల్లి గ్రామానికి సమీపంలోని అటవీ ప్రాంతంలో రెండు ఆవులపై దాడి చేసినట్లు గిరిజనులు తెలిపారు. ఈ దాడిలో ఒక ఆవు మృతి చెందింది. మరో ఆవు తీవ్రంగా గాయపడింది. అటవీ ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న గ్రామాల్లోకి పులి రావడం, పశువులపై దాడి చేయడంతో చుట్టుపక్కల గిరిజన పల్లెల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. పులి మెదలిని రేడియో కాలర్ టెలిమెట్రీ ద్వారా పులి కదలికలను పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

నేడు 22 ఆరోగ్య ప్రాజెక్టులు ప్రారంభం

- హాజరు కానున్న కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి నడ్డా, సిఎం చంద్రబాబు
- డిసెంబర్‌లో 'సంజీవని': మంత్రి సత్యకుమార్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో వైద్య సేవలను బలోపేతం చేసేందుకు రూ.1,272 కోట్లతో చేపట్టిన ఆరోగ్య వసతుల ప్రాజెక్టులను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం విజయవాడలో ప్రారంభిస్తారని వైద్య, ఆరోగ్య శాఖ రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. గుంటూరు మెడికల్ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో మెరుగైన వైద్యం అందించడంతో పాటు, వ్యాధులను తొలిదశలోనే గుర్తించేందుకు రూ.249.50 కోట్లతో 22 కీలక ఆరోగ్య ప్రాజెక్టులను నిర్మించినట్లు వివరించారు. రూ.234.50 కోట్లతో పది అత్యవసర చికిత్సా కేంద్రాలు, రూ.15 కోట్లతో 12 సమగ్ర ప్రజారోగ్య ప్రయోగశాలలున్నాయని చెప్పారు. రాష్ట్రంలో మొత్తం 24 అత్యవసర చికిత్సా కేంద్రాలు నిర్మిస్తున్నామని, ఇప్పటికే పది పూర్తయ్యాయన్నారు. సెప్టెంబరు నెలాఖరుకు మరో మూడు పూర్తి చేసి, మార్చి నాటికి మొత్తం 24 కేంద్రాలను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. డిసెంబరులో 'సంజీవని' కార్యక్రమాన్ని ప్రారంభించి అన్ని ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రులను అనుసంధానం చేయనున్నట్లు మంత్రి చెప్పారు. సమావేశంలో రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ చక్రధర్ బాబు, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ విప్లవ, డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ పద్మావతి, గుంటూరు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ సుందరా చారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ధర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కటకట

న్యూఢిల్లీ : దేశంలో వర్షాభావ పరిస్థితులతో కొనసాగుతున్న ఎండల తీవ్రతతో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతోంది. మరోవైపు థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో బొగ్గు నిల్వలు అడుగంటుతుపోతున్నాయి. దేశంలోని సుమారు మూడింట ఒక వంతు బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాలు తీవ్రమైన ఇంధన కొరతను ఎదుర్కొంటున్నాయని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సిఇఎ) తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో పీక్ పవర్ డిమాండ్ నమోదవుతోంది. గతంలో మే నెలలో నమోదైన 270.70 గిగావాట్ల రికార్డు స్థాయికి సమీపంలోనే కొనసాగుతోంది. ఎల్‌నినో ప్రభావంతో కూడిన సుదీర్ఘ వేడిగాలుల కారణంగా విద్యుత్ వినియోగం పెరగడం, గత కొన్ని రోజులుగా డిమాండ్ స్థిరంగా 267 గిగావాట్ల వద్దే నమోదవుతోంది. ఈ నేపథ్యంలో బొగ్గు నిల్వలు ఆందోళనకర స్థాయికి పడిపోయాయి.

మూడు రోజులకే నిల్వలు..

అవసరమైన నిల్వల్లో 25 శాతం కంటే తక్కువగా లేదా కేవలం మూడు రోజులకు సరిపడా మాత్రమే బొగ్గు నిల్వలు ఉన్న ప్లాంట్ల సంఖ్య ఆగస్టు చివరి నాటికి 45 ఉండగా, సెప్టెంబర్ 9 నాటికి ఆ సంఖ్య ఏకంగా 59కి పెరిగినట్లు సిఇఎ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. పగటి పూట సోలార్ విద్యుత్ కొంతవరకు డిమాండ్‌ను తీరుస్తున్నప్పటికీ.. తగినంత బ్యాటరీ నిల్వ సౌకర్యం లేకపోవడం, జలాశయాలలో నీటి మట్టాలు తగ్గిపోవడం వంటి కారణాల వల్ల థర్మల్ విద్యుత్ కేంద్రాలపై భారం విపరీతంగా పెరిగిందని సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ క్లీన్ ఎయిర్ అనలిస్ట్ మనోజ్ కుమార్ తెలిపారు.

ఈ సంక్షోభాన్ని అధిగమించడానికి ప్రభుత్వం రవాణా వేగాన్ని పెంచింది. విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరాను ముమ్మరం చేసేందుకు రైల్వే నెట్‌వర్క్‌ను విస్తృతంగా వినియోగిస్తున్నారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 3న 370 రైలు రేక్‌లను ఉపయోగించగా.. సెప్టెంబర్ 6 నాటికి వాటి సంఖ్యను 444కి పెంచారు. మరోవైపు ప్రపంచంలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ అయిన కోల్ ఇండియా తన గనుల వద్ద సుమారు 76 మిలియన్ మెట్రిక్ టన్నుల మేర తగినంత నిల్వలు ఉన్నట్టు ప్రకటించింది. రోడ్డు మార్గాల ద్వారా కూడా రవాణాను పెంచుతున్నప్పటికీ, ప్లాంట్లకు సకాలంలో బొగ్గు చేరవేయడమే ప్రస్తుత పరిస్థితిలో అత్యంత కీలకమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఐటిఐ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HOUSING FINANCE

(గతంలో ఫాస్ట్‌ట్రాక్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడు) సిఐఎన్ నం.: U65993MH2005PLC158168

రిజిస్టర్డ్ కార్యాలయం : [illegible] ముంబై-400 012

ఈ మెయిల్ ఐడి : compliance@fasttrackhfc.com వెబ్‌సైట్ : www. itihousing.com

స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు) (రూల్ 8(1))

[illegible]

క్ర. సం.	రుణగ్రహీతల పేరు	తనఖా ఆస్తి వివరణ	డిమాండ్ నోటీసు తేది & మొత్తం 13(2)	స్వాధీనతా తేది
1	1. [illegible] (రుణగ్రహీత మరియు తనఖాదారు) 2. [illegible] (సహ రుణగ్రహీత మరియు తనఖాదారు) లోన్ అకౌంట్ నం.: LLATM01824-250007868	[illegible]	23/04/2026 & Rs. 6,47,684/-	10.09.2026 (భౌతిక స్వాధీనత)

తేది : 12.09.2026
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి
ఐటిఐ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

ICICI Home Finance

కార్పొరేట్ కార్యాలయం : ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై-400059, ఇండియా

శాఖ కార్యాలయం : [illegible] నెల్లూరు పిన్-524004.

ప్రైవేటు సంధి ద్వారా స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

[illegible]

క్ర. సం	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారుల/చట్టబద్ధ వారసుల పేరు లోన్ అకౌంట్ నం.	ఏవైనా తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు	మొత్తం బకాయి	రిజర్వ్ ధర/ ఇఎండి మొత్తం	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది మరియు సమయం	వేలం తేదికి ఓ రోజు ముందు	పర్చేజ్ స్థితి
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)	(H)	(I)
1.	[illegible] లోన్ నం.: LHNEL00001360542 & LHNEL00001361022	[illegible]	Rs. 11,06,299/- September 05, 2026	Rs. 5,00,000/- Rs. 50,000/-	సెప్టెంబరు 21, 2026 11:00 AM To 03:00 PM	సెప్టెంబరు 28, 2026 11:00 AM To 12:00 PM	సెప్టెంబరు 25, 2026 before 04:00 PM	[illegible]

[illegible] (URL Link-www.Auctionspe.com) [illegible]

[illegible] www.icicihfc.com/ [illegible]

తేది : 12 సెప్టెంబరు, 2026
ప్రదేశం : నెల్లూరు

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
సిఐఎన్ నం.: U65922MH1999PLC120106

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

అనుబంధం-IV-A

[illegible] చెన్నై - 600 015.

ఈ-వేలం కమ్ అమ్మకం కొరకు ప్రజా ప్రకటన (అనుబంధం - IV A) (నియమం 8(6))

[illegible]

LOAN NO: AP/NLR/NLOR/A000000288

[illegible]

సం/- అధీకృత అధికారి - హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం కొరకు ప్రజా ప్రకటన

ప్రత్యేకంగా రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, క్రింద పేర్కొన్న శాఖాలలో తాకట్టు పెట్టబడిన బంగారు ఆభరణాల బహిరంగ వేలంను యాక్సిస్ బ్యాంక్, క్రింద పేర్కొన్న బ్రాంచ్‌లో నిర్వహించనుంది. క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, తమ బంగారు ఆభరణాలను తాకట్టుగా పెట్టి, సెక్యూర్డ్‌గా బ్యాంకుకు అనుకూలంగా యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సౌకర్యాన్ని ("బంగారు రుణ సౌకర్యం") పొందారు. వారు పొందిన బంగారు రుణ సౌకర్యానికి సంబంధించి బకాయి ఉన్న మొత్తాన్ని చెల్లించమని రుణగ్రహీతలు/హామీదారులకు డిమాండ్ నోటీసులు జారీ చేయబడ్డాయి. రుణగ్రహీతలు/హామీదారులు బకాయి ఉన్న రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, బ్యాంకు తాకట్టును అమలు చేయవలసి వచ్చింది మరియు క్రింద ఆస్తి షెడ్యూల్‌లో ప్రత్యేకంగా వివరించబడిన తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం అమ్మకాన్ని 12.10.2026న ఉదయం 11:00 గంటలకు "యథాతథంగా", "ఉన్నది ఉన్నట్లుగా", "ఏది ఉంటే అది" మరియు "ఎటువంటి ఆధారం లేదు" అనే ప్రాతిపదికన నిర్వహించాలని ప్రతిపాదించింది. రుణగ్రహీతల వివరాలు మరియు బకాయి మొత్తంతో వేలం నిర్వహించబడుతుంది.

కస్టమర్ పేరు	లోన్ A/c నం.	బకాయి మొత్తం (రూ.)	రీకాల్ నోటీసు తేదీ	స్థూల బరువు	నికర బరువు
బ్రాంచ్ పేరు : అద్దంకి ఎడిటి (ఎ.పి)					
చిట్టిబోయిన శ్రీనాథ్	XXXXXXXXXXX0419	125724.45	04-08-2026	13.700	11.500
కాటం మణికంఠ	XXXXXXXXXXX3837	255066.97	04-08-2026	27.500	24.000
శివసత్యనారాయణ గుర్రపుశాల	XXXXXXXXXXX0326	829661.78	04-08-2026	77.000	70.600
బ్రాంచ్ పేరు : గూడూరు జయజయ (ఎ.పి)					
గార వెంకటకృష్ణయ్య	XXXXXXXXXXX6827	226015.00	04-08-2026	23.100	22.600
బ్రాంచ్ పేరు : కనిగిరి (ఎ.పి)					
దారుకుమల్లి నరసారెడ్డి	XXXXXXXXXXX3387	56324.00	14-08-2026	7.700	7.500
గొట్టిముక్కల రామ కృష్ణ	XXXXXXXXXXX0049	310516.14	04-08-2026	31.400	29.900
బ్రాంచ్ పేరు : కావలి, ఎస్‌పిఎస్ (ఎ.పి)					
దలం వద్ద గోపీనాథ్	XXXXXXXXXXX8157	124628.23	04-08-2026	12.500	12.100
పట్టికల తిరుపతి	XXXXXXXXXXX6232	887748.00	04-08-2026	77.200	74.500
బ్రాంచ్ పేరు : నెల్లూరు (ఎ.పి)					
కువ్వారి లత	XXXXXXXXXXX6572	52012.63	04-08-2026	8.000	6.700
బ్రాంచ్ పేరు : వేదయపాలెం టిఆర్‌ఎ ఎస్‌పిఎస్ (ఎ.పి)					
ముంటపల్లి విజయ్ ప్రసాద్	XXXXXXXXXXX2231	2217281.16	20-07-2026	269.400	223.600
ముంటపల్లి విజయ్ ప్రసాద్	XXXXXXXXXXX4049	1303734.90	27-07-2026	137.700	132.800
బ్రాంచ్ పేరు : ఒంగోలు (ఎ.పి)					
కోమటినేని ప్రశాంతి	XXXXXXXXXXX0864	1434885.65	04-08-2026	127.500	125.000
మల్లెల రోషు బాబు	XXXXXXXXXXX9723	88459.85	14-08-2026	8.500	8.200
మోటమర్రి ప్రసన్న కుమార్	XXXXXXXXXXX5595	1624265.40	14-08-2026	284.700	255.700
మోటమర్రి ప్రసన్న కుమార్	XXXXXXXXXXX1577	1425316.00	14-08-2026	259.200	234.700
రమేష్ బాబు మద్దులూరి	XXXXXXXXXXX5767	3038105.31	04-08-2026	318.100	289.100
బ్రాంచ్ పేరు : పామూరు (ఎ.పి)					
మక్క మల్లికార్జున	XXXXXXXXXXX3173	235891.59	14-08-2026	26.200	25.600
బ్రాంచ్ పేరు : కందుకూరు (ఎ.పి)					
ఉపాసి మధు బాబు	XXXXXXXXXXX0057	154817.18	14-08-2026	20.100	19.100
షేక్ మహబూబ్ రెహమాన్	XXXXXXXXXXX0140	1001199.93	04-08-2026	92.900	87.100

టెండర్ యొక్క నిబంధనలు మరియు షరతులు

[illegible]

పైన పేర్కొన్న శాఖల పేర్లు. వేలం తేదీ: 12.10.2026

[illegible]

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్

అధీకృత అధికారి,
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

HONOURABLE SPECIAL SUB COURT, MADURAI, TAMIL NADU. (FOR M.C.O.P.CASES) I.A.No: 1/ 2026 in M.C.O.P.No: 554 / 2017

GURUNATHAN, S/o.Irulappan, No.5, Mariamman Kovil Theru, Ukkaday,Ariyamangalam, Tiruchirappalli, TAMIL NADU-62010.
— Petitioner / Claimant
— VS —
R.1. SHAIK MASTHAN, S/o.Masthan Saheeb, Muthukar, Muthukar (Via), Muthukur Post, Nellore District, ANDHRA PRADESH-524001.
— 1-st Respondent / 1-st Respondent

NOTICE

Take Notice that the above named Petitioner / Claimant have filed Section 5 Petition for 2753 Days to condone the delay petition for filing Restore petition Against 1-st Respondent / 1-st Respondent before this Honourable Court. If you have got any objection, you may either directly or through a lawyer appear before this Honourable Court on 21.09.2026 at 10.00 A.M and file your objections. Failing which you will be decided Exparte.

R.GANESAN,M.A.,B.L.,
V.MUNIYANDI,M.A.,B.L.,
ADVOCATES, MADURAI, TAMIL NADU.

PUBLIC NOTICE

TO WHOMSOEVER IT MAY CONCERN

My client Hosachiguru intend and consider to purchase the following immovable properties being converted Land situated at Kadur Village, Chilamathur Mandal, Sathya Sai Dist, Andhra Pradesh State, measuring 69 Acres 10 Cents comprising in Sy No's as follows:

Sy No	Extent Acre	Extent Cents
817-1	5	7
817-2	4	0
817-3	1	33
817-5	2	0
817-6	2	50
817-7	2	0
817-8	2	0
817-9	1	0
827-2	5	0
827-3	5	0
830-1	2	17
830-2	5	0
830-3	4	99
830-4	5	0
831-1	2	8
832-4	4	96
813-1	4	95
813-2	0	82
813-3	5	5
813-5	0	62
813-6	3	76
	69 Acre 10 Cents	

The aforesaid converted lands are peacefully, absolutely and exclusively owned and possessed by M/s PARK MEDIPLEX PRIVATE LIMITED, further the owner hereby affirm that the entirety of these properties is free from all encumbrances, charges, litigation, or claims of any kind, having clear, valid and marketable title thereto.

The owner further confirms that no existing sale agreements, either written or verbal, are in place for these lands. Any person, institution, or interested party with adverse claims or disputes must communicate such claims to the undersigned within 15 days of this public notice. Failure to do so will result in the lawful presumption that my client and their nominees are free to proceed with the purchase of the properties as bona fide buyers, without any legal hindrances, and no further claims will be entertained. Issued on instruction from My Client.

RAKSHITHA P, Advocate,
Mob: +91 7975392495
office at No. 125/1-18, GK Arcade, 3rd Floor, 1st Block, Next Namadari's Hotel Jayanagar, Bangalore, Karnataka- 560011.
Place: Bengaluru Date: 10/09/2026